తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
30 మే 2026
పేజీలు : 8
Follow :



## రైతుల ధాన్యం కొనుగోళ్లలో
# ఎలాంటి కటింగ్ జరగొద్దు

- నాణ్యత పరిశీలించిన ధాన్యాన్నే రైస్ మిల్లులకు తరలించాలి
- జూన్ 2 నాటికి అన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కోనుగోలు పూర్తి చేయాలి
- ధాన్యం కోనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి,మే 29(జనంసాక్షి) :**
జిల్లాలో రైతుల ధాన్యం కొనుగోళ్ల లో ఎలాంటి కటింగ్ జరగొద్దని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లో వరి ధాన్యం కొనుగోళ్ల పై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రైతుల ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్ జరగకూడదని స్పష్టం చేశారు. ఎవరైనా మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నాణ్యత పరిశీలించిన ధాన్యాన్ని మాత్రమే రైస్ మిల్లులకు తరలించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ కటింగ్ చేయవద్దని అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన 100 శాతం ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలని ఆదేశించారు.జూన్ 2 నాటికి అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి కేంద్రాలను మూసివేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డీఆర్‌డీవో కలిందిని, డీసీవో శ్రీమాల, ఏపీఎంలు, ఏ.పి.ఓ.లు ,సంబంధిత అధికారులు తదితరులు ,పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత చర్యలను పటిష్టంగా అమలు చేయాలి

- కొత్త డిపో సమీపంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి
- రోడ్డు ప్రమాదాలపై అంబులెన్స్ స్పందన సమయ నివేదిక సిద్ధం చేయాలి
- రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి,మే 29(జనంసాక్షి) :**
జిల్లాలో రోడ్డు భద్రత చర్యలను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీతో కలిసి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ కొత్త డిపో సమీపంలో బస్ స్టాండ్ రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ కు అవసరమైన ప్రణాళిక రూపొందించి సమర్థ వంతంగా అమలు చేయాలని సూచించారు.రోడ్డు భద్రతకు సంబంధించిన పనులను ప్రాధాన్యతగా తీసుకుని అమలు చేయాలని తెలిపారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి అవసరమైన హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల సమయంలో అంబులెన్స్ స్పందన సమయంపై ప్రత్యేక నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద స్థలానికి అంబులెన్స్ చేరుకునే సమయం, ఎదురవుతున్న ఇబ్బందులు, తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక అందించాలని తెలిపారు.అవసరమైన చోట్ల విద్యుత్ టవర్లు, విద్యుత్ స్తంభాలను సక్రమంగా మార్పిడి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.రహదారుల పరిశుభ్రతను



ప్రతిరోజూ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ భవ్ సింగ్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోప్టా చట్టం అమలును పటిష్టంగా చేపట్టాలి

- విద్యాసంస్థలు, హాస్టళ్ల సమీపంలో పొగాకు విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి
- ఎన్‌టీసీపీ & కోప్టా చట్టం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి,మే 29(జనంసాక్షి) :**
జిల్లాలో కోప్టా చట్టం-2003 అమలును పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీతో కలిసి ఎన్‌టీసీపీ అండ్ కోప్టా చట్టం అమలుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ కోప్టా చట్టం అమలు అత్యంత అవసరమని, అన్ని శాఖలు సమన్వయంతో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలను పొగాకు రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.హాస్టళ్లు, గురుకులాలు, పాఠశాలల సమీపంలో ఉన్న దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు. పోలీసు శాఖ సహకారంతో జూనియర్ కళాశాలలు, ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, మార్కెట్ ప్రాంతాలు వంటి ప్రజా ప్రదేశాల్లో ధూమపానం చేసే వారిపై వెంటనే జరిమానాలు విధించాలని తెలిపారు. మైనర్లకు పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రతి నెలా గ్రౌండ్ లెవల్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి చట్ట అమలును పర్యవేక్షించాలని సూచించారు.అన్ని పొగాకు ఉత్పత్తులపై ఆరోగ్య హెచ్చరికలు తప్పనిసరిగా ఉండాలని, కోప్టా చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామి నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి,మే 29(జనంసాక్షి) :**
జిల్లాకు ఉపాధి హామి పథకం క్రింద మంజూరైన మెటీరియల్ కాంపోనెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్ శాఖ అభివృద్ధి పనుల పురోగతిపై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కో య శ్రీ హర్ష మాట్లాడుతూ జూన్ రెండవ వారం నాటికి ఉపాధి హామి పథకం క్రింద మంజూరైన నిధుల వినియోగం పూర్తి




కావాలని తెలిపారు. జూన్ చివరి వరకు మంజూరైన ఉపాధి హామి పనులను ప్రత్యేక శ్రద్ధతో గ్రౌండింగ్ చేస్తూ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.జిల్లాలో నిర్మాణంలో ఉన్న నాలుగు తహసీల్దార్ కార్యాలయాల పనులను జూన్ రెండవ వారం నాటికి పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. పెద్దపల్లి మండలం రాఘవపూర్ లో నిర్మిస్తున్న ఇందిరా మహిళ శక్తి జిల్లా భవనం పనులను పూర్తి చేసి జూన్ 2న ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ శంకరయ్య, డి ఆర్ డి ఓ కాళిందిని, కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్, డీఈలు, ఏఈలు,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌కో జర దేఖో..!

## ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు
## పట్టించుకోని అధికారులు..

**సదాశివనగర్ (జనంసాక్షి)**
సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామ శివారులో ఉన్న 25వ నంబర్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలు అత్యంత ప్రమాద కరంగా వేలాడుతున్నాయి. నేలకు అతి సమీపంలో ఊగుతున్న తీగలతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానిక రైతులు, బాటసారులు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.



క్షేత్రస్థాయిలో ఇంత తీవ్రమైన సమస్య కనిపిస్తున్నా, విద్యుత్ శాఖ (ట్రాన్స్‌కో) అధికారులు మాత్రం కంటితుడుపుగా వ్యవహరిస్తూ, తమకేమీ పట్టనట్టు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట**
వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు, కూలీలు నిత్యం ఈ ట్రాన్స్‌ఫార్మర్ పరిసరాల్లో తిరుగుతుంటారు. మూగజీవాలు సైతం ఇక్కడే మేత మేస్తుంటాయి. విద్యుత్ తీగలు కిందికి వేలాడుతుండటంతో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రాణాలు గాల్లో కలవడం ఖాయంగా కనిపిస్తోంది. అధికారుల నిర్లక్ష్యం చూస్తుంటే.. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించిన తర్వాతే స్పందిస్తారా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. కార్యాలయాల్లో కూర్చోవడం కాదు.. జరా క్షేత్రస్థాయికి వచ్చి చూడండి. ప్రమాదకరంగా ఉన్న తీగలను తక్షణమే సరిచేయాలంటున్నారు .ఇప్పటికైనా ట్రాన్స్‌కో అధికారులు తక్షణమే స్పందించి, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసి, ప్రమాదాలు జరగకముందే చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు .



## రెడ్ క్రాస్ సభ్యత్వ విస్తరణకు బోధన్ ఆర్డీవో సానుకూల స్పందన

**బోధన్, మే 29 ( జనంసాక్షి ) :**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ విస్తరణ కార్యక్రమంలో భాగంగా బోధన్ డివిజన్ ఆర్డీఓ విజయ కుమారిని మర్యాదపూర్వకంగా కలిసి రెడ్ క్రాస్ సభ్యత్వ ప్రోత్సాహంపై చర్చించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలు, సభ్యత్వం ప్రాధాన్యత గురించి వివరించగా, ఆర్డీఓ సానుకూలంగా స్పందిస్తూ తమ కార్యాలయ సిబ్బంది మాత్రమే కాకుండా ఇతర ప్రభుత్వ అధికారులతో కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడతామని హామీ ఇచ్చారు. తర్వాత బోధన్ తహసీల్దార్ విఠల్ కూడా సానుకూలంగా స్పందించి రెడ్ క్రాస్ సభ్యత్వ విస్తరణ ద్వారా మరింత సేవా కార్యక్రమాలు ప్రజలకు చేరువ అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు, బోధన్ డివిజన్ చైర్మన్ పోలవరపు బసవేశ్వర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, మేనేజింగ్ కమిటీ సభ్యులు విద్యావికాస్ శ్రీనివాస్ రావు ,బోధన్ మండల చైర్మన్ ఇందూరు కొడాలి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన, మహిళా వారోత్సవాలను భాగంగా 9 కోట్ల 85 లక్షల రుణాల మంజూరు

**ఎడపల్లి, మే 29 ( జనంసాక్షి ) :**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, మహిళా వారోత్సవాలలో భాగంగా ఎడపల్లి మండలంలోని మహిళా సంఘాలకు 9 కోట్ల 85 లక్షల రుణాలను ముందస్తుగా మంజూరు చేయడం జరిగిందని ఎడపల్లి మండల ఏపీఎం రాజేందర్ శుక్రవారం తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఎడపల్లి మండలంలోని ఎస్బిఐ, కెనరా బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పరిధిలోని 92 సంఘాలకు 9 కోట్ల 85 లక్షలు రూపాయలకు సంబంధించి మంజూరు పత్రాలను అందించారు. మండలానికి ఫామ్ విభాగంలో మంజూరైన రామ్ లాంబ్ , పెరటి కోళ్లు, చాప్ కట్టర్స్, ఫాడర్ ప్లాట్స నిధులను సంఘ సభ్యులకు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజేందర్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల సమైక్య ఓబీ మెంబర్లు, గ్రామ సంఘాల అధ్యక్షులు, బ్యాంకు మేనేజర్లు సీసీలు పాల్గొన్నారు.

## కోరపల్లి గ్రామంలోని ఎల్లమ్మ తల్లి దేవాలయంలో చోరీ



**జమ్మికుంట, మే 29 (జనం సాక్షి):**

జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో గల ఎల్లమ్మ తల్లి దేవాలయంలో గుర్తుతెలియని దుండగులు ఆలయం యొక్క హుండీని పగలగొట్టి అందులో ఉన్న 20వేల రూపాయల నగదు తో పాటు భక్తులు సమర్పించిన కానుకలను దొంగిలించారని గౌడ కులస్తులు తెలిపారు.గత నాలుగు సంవత్సరాల నుండి భక్తులు సమర్పించిన కానుకలు హుండీలోనే ఉన్నాయని అప్పటినుండి హుండీని లెక్కించడం చేయలేదని పెద్ద మొత్తంలో దొంగతనం జరిగినట్లు వారు తెలిపారు.గతంలో ఇదే మాదిరిగా వీణవంక మండలంలోని కొండపాక గ్రామం తో పాటు పలు గ్రామాలలో ఊరు చివరన ఉన్న ఎల్లమ్మ తల్లి దేవాలయాలలో చోరీలు జరగడం జరిగిందని వారు తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో రివ్యూ సమావేశం

**భిక్కనూరు మే 29 (జనంసాక్షి మండల ప్రతినిధి)**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలంలోని 7ఉపకేంద్రలలోని ఆరోగ్య కార్యకర్తలు సూపర్వైజర్లు, ఫార్మసిస్ట్,లాబ్టెక్నీషియన్,స్టాఫ్ నర్స్ తో మండల కేంద్రంలో డాక్టర్ యేమిమా రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు, ఈసందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మండలంలోని హెచ్.పి.వి వ్యాక్సినేషన్ ఇప్పటివరకు 218 మంది బాలికలకు ఇవ్వడం పూర్తయింది,మిగిలిన వారిని వ్యాక్సిన్ తీసుకోవాలని ప్రోత్సహించి ఆరోగ్యకేంద్రానికి పంపించాలని సూచించారు,అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు హెచ్.పి.ఎల్సి టెస్టులు చేయించాలని అదేవిధంగా వ్యాధినిరోధక టీకాల వేయించాలని సూచించారు,జూన్ నెల 28 తేదీ నుండి పల్స్ పోలియో కార్యక్రమం బూతు లెవల్ నిర్వహించడానికి, హౌస్ టు హౌస్ తిరిగి 0-5 పిల్లలకు పోలియో చుక్కలు వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది, కాబట్టి యాక్షన్ ప్లాన్ రెడీగా చేయమని ఆదేశించారు,హాయ్ రిస్క్ ప్రాంతాలను గుర్తించి అక్కడ సర్వే చేసి ముఖ్యంగా ఇటుక బట్టీలు, కన్స్ట్రక్షన్ జరిగే ప్రదేశాలు, కంపెనీలు, పౌల్ట్రీ ఫారం లో సర్వే చేసి 0-5 సంవత్సరలకు పిల్లలను గుర్తించి నివేదికల సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ,సిబ్బంది సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## సెస్ కార్యాలయం ముందు.. తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులను నిరసన..

**గంభీరావుపేట మే 29 (జనం సాక్షి);**



గంభీరావుపేట మండల కేంద్రంలో సెస్ కార్యాలయం ముందు తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు సుమలత శర్మ సుధాకర్ శర్మ సురేష్ సతీష్ లు నిరసన తెలిపారు. 50 ఏళ్ల చరిత్ర గల సెస్ ను ఎండిపిసిఎల్ కలపడం నిరసిస్తూ వెంటనే సెస్ యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13 మండలాల సెస్ వినియోగదారులు 500 కు పైగా సెస్ ఉద్యోగులు ఆధారపడి ఉంటే దానిని ఎన్ పిడిసీఎల్ విలీనం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విలీనియం వెనుక కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు కోట్ల విలువచేసే సెస్ ఆస్తులను కొల్లగొట్టడానికి పార్టీలు మాట్లాడడం లేదని సెస్ రైతుల వినియోగదారులు ఎందుకు నా పాలకవర్గం ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆ పాలకవర్గం కు చైర్మన్ డైరెక్టర్ రాజీనామా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ విలీనంకు వారు కూడా సహకరిస్తున్నట్లు ఆరోపించారు. రైతుల ప్రయోజనాలతో ఉన్న సెస్ వెంటనే విలీనాన్ని ఉపసంహరించుకొని యధావిధిగా సెస్ కొనసాగించాలని డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన మండల ఇన్చార్జి కూర సురేష్ జిల్లా ఇన్చార్జి వరద సతీష్ సుమలత శర్మ సుధాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## లింగన్నపేటలో ధాన్యం కొనుగోలు పూర్తి.. హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు..

**గంభీరావుపేట మే 29 ( జనం సాక్షి);**



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు పూర్తి అయిన సందర్భంగా గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లయ్య పాలకవర్గ సభ్యులు ఐకెపి సెంటర్ నిర్వాకులు రైతులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలో మొట్టమొదటిగా కొనుగోలు పూర్తి చేసిన గ్రామం లింగన్నపేట 32 రోజుల్లో 37 వేల ధాన్యం సేకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లయ్య మాట్లాడుతూ మా లింగన్నపేటలో ఈసారి ఎక్కువ దిగుబడి రావడంతో ఐకెపి ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు 32 రోజుల్లో 37 వేల ధాన్యం సేకరించి ధాన్యం కొనుగోలు పూర్తయ్యాయి. ఐకెపి సెంటర్ కొనుగోలుకు పాలకవర్గం గ్రామస్తుల చొరవతో గ్రామ హమాలీలతో పాటు బీహార్ హమాలీలు తీసుకువచ్చి ధాన్యం కొనుగోలు పూర్తి చేశామని దీనికి సహకరించిన అధికారులకు ఐకెపి సెంటర్ నిర్వాహకులకు మిల్లర్ లారీ ట్రాక్టర్ యజమాన్యులకు డ్రైవర్లకు హమాలీలకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లయ్య. సీసీ వనిత. ఉప సర్పంచ్ నర్సింలు.వార్డు సభ్యులు సత్యనారాయణ. పాలకవర్గం ఐకెపి సెంటర్ నిర్వాకులు సిబ్బంది హమాలి రైతులు గ్రామస్తులు. రమేష్. వేణు. తదితరులు పాల్గొన్నారు.




## భిక్కనూరు సొసైటీలో విత్తనాల కౌంటర్ ప్రారంభం

**భిక్కనూరు మే 29 (జనం సాక్షి మండల ప్రతినిధి)**

మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం జీలుగు విత్తనాల కౌంటర్ ను సొసైటీ అధ్యక్షులు గంగల భూమయ్య, గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ కలిసి ప్రారంభించారు, ప్రభుత్వం ద్వారా రైతులకు జీలుగు విత్తనాలు రాయితీ పై అమ్మకానికి సిద్ధంగా ఉన్నట్లు చైర్మన్ గంగల భూమయ్య తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విత్తనాలు అవసరం ఉన్న రైతులు వచ్చి తీసుకెళ్లాల్సిందిగా తెలిపారు, ఈక్రమంలో సొసైటీ సీఈఓ రాజు,ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్లు,దేవాలయ కమిటీ చైర్మన్ లింబాద్రి, పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి,రాజబాబు గౌడ్, సొసైటీ సిబ్బంది బాసం స్వామి, పసుల రవి కిరణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భాషిత పాఠశాల 22వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఆర్మూర్, మే 29 ( జనంసాక్షి):**

ఆర్మూర్ పట్టణంలోని శ్రీ బాషిత పాఠశాల 22వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.వేడుకలో భాగంగా సంప్రదాయ పద్ధతిలో జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా నిర్వహించిన "పేరెంట్స్ రీల్స్ కాంటెస్ట్"లో తల్లిదండ్రులు పాఠశాలపై తమ అనుభవాలను,మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు.అందరిలో ఆనందాన్ని, భావోద్వేగాలను కలిగించిన సన్నివేశంగా మారింది.అనంతరం శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా తల్లిదండ్రులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రయాణంలో మాకు అండగా నిలిచిన ప్రతి తల్లిదండ్రులకి,అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ప్రతిభతో పాఠశాలకు పేరు తీసుకొస్తున్న విద్యార్థులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.మన పాఠశాల అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు.భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలను కలిసి సాధిద్దామని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కమల,సుమాలిని,ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేలంపాటలో షట్టర్లను దక్కించుకున్న శ్రీనివాస్ గౌడ్

**పెద్ద కొడప్గల్ మే 29 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గ్రామ పంచాయితీ షట్టర్ల వేలంపాట శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ.. సెంటర్ లైటింగ్ పనులలో భాగంగా గ్రామ పంచాయతీ షట్టర్లను తీసివేయడం జరుగుతుందని, ఇందుకుగాను షట్టర్స్, రేకులు, రాడ్ల విక్రయానికి వేలంపాట నిర్వహించినట్లు తెలిపారు. ఈ వేలంపాటలో తొంట శ్రీనివాస్ గౌడ్ 1,95,000 రూపాయలకు రేకుల షెడ్డులు, రాడ్లు, షటర్లు దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## త్వరలోనే కార్పొరేట్ స్థాయి ప్రభుత్వ పాఠశాలలు..

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వమే ముందు : ప్రభుత్వ విప్

○సుల్తానాబాద్ కి తల మాణికం. సుల్తానాబాద్ అభివృద్ధికి లోటు లేకుండా సుల్తానాబాద్ అభివృద్ధి

○బాలసదన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్,మే 29(జనంసాక్షి) :**
ఎలాంటి లోటు లేకుండా, సుల్తానాబాద్ మున్సిపల్ ను అన్ని రంగాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శు క్రవారం సుల్తానాబాద్ మున్సిపల్ లోని రెండు కోట్ల 8 లక్షలతో నిర్మాణం చేసిన బాలసదన్, మానసిక వికలాంగుల అదనపు భవనాన్ని చింత కుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ రమణా రావు మాట్లాడుతూ వృద్ధాశ్రమంతో పాటు బాలసదన్, మానసిక వికలాంగుల భవనాలను ప్రశాంతమైన వాతావరణంలో తీర్చిదిద్దాలని సూచించారు. ఇంకా అవసరమైన నిధులను మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఇక్కడ ఉన్నటువంటి కార్యాలయాలను తరలించుకుపోయారని, రైతుల వరి పంట మక్కలు కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ముందుందని, ప్రతిపక్షాలు విష ప్రచారం చేసిన ఎవరు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రానున్న రోజులలో కార్పొరేట్ ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయబోతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, వర ప్రదీప్, చింతల రాజు, గా దాసు మంజుల తొర్రి కొండ ప్రభాకర్, చిలుక సతీష్, సాయిరి మహేందర్,సర్పంచ్ సాయికిరణ్,తోపాటు ఇతరులు పాల్గొన్నారు.



## మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

**రామడుగు(జనంసాక్షి):**
రామడుగు మండలం వెలిచాల గ్రామంలో మహిళలకు వీవీఆర్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని సర్పంచ్ వీర్ల నర్సింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీర్ల నర్సింగ రావు మాట్లాడుతూ గ్రామంలోని మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ అవకాశం కల్పించిన వీర్ల వెంకటేశ్వరరావుకు వీవీఆర్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ అవకాశం వినియోగించుకొని మహిళలు విద్యార్థినిలు భవిష్యత్తులో ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఉద్యోగ ఉపాధి అవకాశాల వైపు నడిచేలా ఉండాలని భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్ రావు, ఉప సర్పంచ్ ఎల్లమల్ల వసంత, వార్డు సభ్యులు , వీర్ల సంజీవరావు ఫౌండేషన్ డైరెక్టర్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్, గ్రామ మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలో పర్యటించిన సీఎండీ..






**గోదావరిఖని, జనంసాక్షి:**
సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి రామగుండం ఏరియా-1లో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు.ప్రధానంగా గనుల్లో బొగ్గు ఉత్పత్తి, కార్మిక సంక్షేమం, భద్రతా చర్యలు,కంపెనీ కల్పించిన అనేక సౌకర్యాలపై సమీక్షించారు.సీఎండీ జీడీకే.11వ గనిలో ఉద్యోగులు, అధికారులు, కార్మికులతో కంపెనీ అభివృద్ధికి కార్మికుల సూచనలు తీసుకున్నారు.సింగరేణి ఆర్‌జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్ నిర్వహణలో అధికారులతో సీఎండీ సమావేశాన్ని నిర్వహించారు. సంస్థ ప్రస్తుత పరిస్థితులు, బొగ్గు ఉత్పత్తి పెంపు, ఉత్పాదకత, నాణ్యత మెరుగుదల,భవిష్యత్తు ప్రణాళికలపై ఉద్యోగులతో చర్చించారు.సింగరేణి సంస్థకు ఉన్న గొప్ప అనుభవం, క్రమశిక్షణ, సమిష్టి పనితత్వం సంస్థను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయని పేర్కొన్నారు. ఉత్పత్తి పెంపుతో పాటు కార్మిక సంక్షేమం, భద్రతకు కూడా సమాన (పాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా గనిలో ఏర్పాటు చేసిన 5వ ప్రాజెక్టులో మ్యాన్‌రైడింగ్ సిస్టంను సీఎండీ ప్రారంభించారు.ఈ వ్యవస్థ ద్వారా గని ఉపరితలం నుంచి అండర్‌గ్రౌండ్ పని (పాంతాలకు కార్మికులు సురక్షితంగా, వేగంగా సౌకర్యవంతంగా చేరుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.దీని ద్వారా కార్మికుల శారీరక శ్రమ గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. మ్యాన్‌రైడింగ్ సిస్టం ఏర్పాటు, ఇతర పనులలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులను సీఎండీ అభినందించి సన్మానించారు.ఉద్యోగుల అంకితభావం, కృషిని ప్రశంసించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ మాట్లాడుతూ జీడీకే.11వ గనిలో అత్యధిక మెకనైజేషన్ కలిగిన, అత్యధిక ఉత్పాదకత సాధిస్తున్న రెండవ అతిపెద్ద గని అని తెలిపారు.ఆధునిక యంత్రాలను సమర్థవంతంగా వినియోగించి కాస్ట్ ఆఫ్ ఆపరేషన్ తగ్గిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సూచించారు.
ఈ సందర్భంగా డైరెక్టర్ (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్) కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందరూ సమిష్టితో పనిచేసి జీరో లాస్ స్థాయికి తీసుకెళ్లి లాభాలతో ముందుకు నడిపించాలన్నారు.ప్రస్తుతం ఒక మిలియన్ టన్నుల ఉత్పత్తిని భవిష్యత్తులో 1.5 మిలియన్ టన్నుల ప్రాజెక్ట్‌గా అభివృద్ధి చేసే దిశగా అందరూ సహకరించాలని సూచించారు.తదుపరి సీఎండీ జీడీకే.5 ఓసీపీని సందర్శించారు.బొగ్గు, ఓవర్‌బర్డెన్ ఉత్పత్తి, రవాణా, యంత్రాల వినియోగం,ఉత్పాదకతపై సమీక్ష నిర్వహించారు. కేటాయించిన లక్ష్యాలను భద్రత,సామర్థ్యం, నాణ్యతను కాపాడుతూ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం రామగుండం-1 ఏరియాలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియాన్ని సందర్శించి ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యుల కోసం అందిస్తున్న క్రీడా, వినోద సదుపాయాలను పరిశీలించారు. ఉద్యోగుల ఆరోగ్యం, సంక్షేమం కోసం క్రీడలు, ఆరోగ్యకరమైన వినోద కార్యక్రమాలను ప్రోత్సహించాలని సూచించారు.



## అక్రమ నిర్మాణాలను తొలగించాలి

### నగర మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని, జనంసాక్షి:**
టీచర్స్ కాలనీలో కాలువపై ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి వరద కాలువ నిర్మాణ పనులు ప్రారంభించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళికా విభాగం అధికారు లతో కలిసి శుక్రవారం టీచర్స్‌కాలనీ, శ్రీనగర్‌కాలనీ సందర్శించారు.వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా అంతరాయం కలగకుండా ఉండేందుకు వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. డిఎంఎఫ్‌టి నిధులు రూ.4 కోట్లలో భాగంగా ప్రతి పాదించిన ఈకాలువ నిర్మాణం త్వరితగతిన పూర్తయితే వర్షా కాలంలో వరద ముంపు ఉండదని అన్నారు.పనుల ప్రారంభో త్సవం సందర్భంగా ఎంఎల్ఎ జారీ చేసిన ఆదేశాల మేరకు కాలువపై వెలసిన అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించాలని అన్నారు.శనివారం నుండి పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.ఈ సంధర్భంగా ఆయన వెంట కార్పొరేటర్లు వడ్లూరి రవి, చిదురాల నాగరాజు, బాలసాని తిరుపతి, టిపిఎస్ నవీన్, ఎఇ తేజస్విని తదితరులు ఉన్నారు.

## రామగుండం రైల్వే స్టేషన్‌లో 'స్వచ్ఛతా పక్వాడా'

**గోదావరిఖని, జనంసాక్షి:**
'స్వచ్ఛతా పక్వాడా' వేడుకల భాగంగా ఎన్టీపీసీ రామగుండం సంస్థ దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సీఆర్) సహకారం తో రామగుండం రైల్వే స్టేషన్‌లో ఒక వీధి నాటకాన్ని (నుక్కడ్ నాటక్) నిర్వహించింది. ప్రజలలో పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత, పౌర బాధ్యతలను పెంపొందించడమే లక్ష్యంగా, 'బాలికా సాధికారత మిషన్' (జెఎం) బాలికలు ఈ అవగాహన కార్యక్రమాన్ని ప్రదర్శించారు.ఎన్టీపీసీ రామగుండం ఆర్‌ఈడీ చందన్ కుమార్ సమంతా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హెచ్‌ఓహెచ్‌ఆర్ సాగర్ రంజన్ సాహూ, హెచ్‌ఆర్ బృందం, ఎంజీఆర్, ఎఫ్‌ఎం విభాగాలకు చెందిన అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.తమ ప్రభావవంతమైన ప్రదర్శనలు, సామాజిక సందేశాల ద్వారా, జెఎం బాలికలు బహిరంగ ప్రదేశాలలో పరిశు భ్రత పాటించాల్సిన ఆవశ్యకతపై ప్రజలలో అవగాహన కల్పించారు.అలాగే 'స్వచ్ఛ భారత్' మిషన్ విజయవంతానికి తమ వంతు కృషి చేసేలా పౌరులను ప్రేరేపించారు.





## బాల్య వివాహాల నిరోధిక చట్టం పైన పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం

**పెద్దపల్లి,మే 29(జనంసాక్షి) :**
జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో శుక్రవారం పంచాయతీ కార్యదర్శిలకు ఒక్క రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లో బాల్య వివాహాలు నిర్మూలించాలని అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జెడ్పీ సీఈఓ సంజీవరావు, సూపరింటెండెంట్ రమేష్, జిల్లా సంక్షేమ అధికారి. పి. వేణుగోపాల్ రావు, సీడీపీఓ కవిత, డీసీపీఓ జితేందర్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ, కనకరాజు, సతీష్, సమత, స్వర్ణ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ రహిత సమాజ నిర్మాణంలో నిక్షయ్

### - శివిర్ - టీబీ స్క్రీనింగ్స్ పరీక్షలు





**సుల్తానాబాద్, మే 29 (జనంసాక్షి) :**
మండలంలోని ఐతరాజుపల్లి గ్రామంలో గర్రెపల్లి పి హెచ్ పి సి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ సహకారం తో అధునాతన ఎక్స్రే పరికరం తో ఛాతి ఎక్స్రే పరీక్షలు నిర్వహించడం నిర్వహించారు. ఇందులో సుమారు 130 మంది గ్రామ ప్రజలకు పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్,వార్డు మెంబర్లు ఎర్రం రమణారెడ్డి,గుడాల మారుతి, న్యాతరీ అరవింద్, ఎర్రం రమ్య, మాజీ వార్డు మెంబర్ రమణాచారి, సబ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్,సంతోష్, ఏఎన్ఎంలు షబానా, భూలక్ష్మి, ఆశా కార్యకర్తలు ప్రమీల, కవిత, జమున, స్వరూప, సరోజన, హెచ్ ఏ రాజేశ్వర్ రావు, పిహెచ్ఎన్,భారతి, అనిత ఎక్స్రే టెక్నీషియన్ తదితరులు పాల్గొనారు.

## నీరటి శంకర్ కు ఘన సన్మానం

**సుల్తానాబాద్,మే 29(జనంసాక్షి) :**
ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నూతనంగా నియామకం అయిన నీరటి శంకరును శుక్రవారం మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ శాలువాతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కార్మికులు ఐఎన్టీయూసీ పక్షాన ఉండాలని నూతనంగా నియామకం అయిన నీరటి శంకర్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ను, మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నీరటి శంకర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పక్షాన ఐ ఎన్ టి యు సి ఉండగా ఉంటుందని అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా నీరటి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల రాజమల్లు వరప్రదీప్ తొ గ్రికొండ ప్రభాకర్ రాకేష్ తదితరులు ఉన్నారు.




## జూన్ 2 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనం ప్రారంభానికి సిద్ధం చేయాలి: కలెక్టర్

### ○ రాఘవపూర్‌లో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి,మే 29(జనంసాక్షి) :**
జూన్ 2 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనం ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.పెద్దపల్లి మండలం రాఘవపూర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి జిల్లా స్థాయి భవనం పనులను లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మహిళా సంఘాలకు సొంతంగా భవనం ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జిల్లా స్థాయి ఇందిరా మహిళా శక్తి భవనాన్ని నిర్మిస్తోందని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నూతన భవనాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. భవనంలో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, సమావేశాల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ప్రతి పనిని పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. భవన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.మహిళా సంఘాల అభివృద్ధికి ఉపయోగపడేలా జిల్లా స్థాయి ఇందిరా మహిళా శక్తి భవనంలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి జూన్ 2న ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాలిందిని, ఈఈ పంచాయతీరాజ్ శంకరయ్య,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




### సింగరేణి ఆసుపత్రిని రెనె హాస్పిటల్‌కు

## అమ్ముకున్నారు..

### ○ కార్డియాక్ సెంటర్ పేరు మార్చాలి..
### ○ సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక..

**గోదావరిఖని, జనంసాక్షి:**
సింగరేణి కంపెనీ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల కోసం నిర్మించిన క్యాత్ లాబ్ సెంటర్ పేరు ను సింగరేణి రెనే అని పేరు పెట్టడం దుర్మార్గమైన చర్య అని..ఇది సింగరేణి కంపెనీ దవాఖానాలను కనుమరుగుచేయడానికి చేసే కుట్ర లాగా కనపడుతుందని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు అన్నారు. సింగరేణి రెనే కార్డియాక్ కేర్ సెంటర్ పేరులో నుండి రెనే పేరును వెంటనే తొలగించాలన్నారు.రెనె అని పెట్టడానికి ఎన్ని డబ్బులు తీసుకున్నారని యాజమాన్యాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు.రెనె హాస్పిటల్ పేరు వెంటనే తొలగించుకుంటే వారం తరువాత మేమే ఆ పేరుని తొలగిస్తామన్నారు.గెలిచిన సంఘం నాయకుని ఇంట్లో రాత్రి కరెంట్ పోయిందని చెప్పగానే ఎలక్ట్రీషియన్‌ను నైట్ షిఫ్ట్‌లో పెట్టడం సరికాదని నాయకులు పేర్కొన్నారు.సింగరేణిలో ఎక్కడా కూడా ఇది లేదన్నారు.ఒక ఎలక్ట్రీషియన్‌ను నైట్‌షిఫ్ట్‌లో పెట్టాలంటే ఒక హెల్పర్, మ్యాన్ వే క్లర్క్, జీప్, నైట్‌షిఫ్ట్ అలవెన్స్ వారికి అన్ని సదుపాయాలు కూడా కల్పించాలని సూచించారు.ఎవరో నాయకుని కోసం సిస్టమ్‌ను మార్చడం సరికాదన్నారు.వెంటనే యధావిధిగా కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రియాజ్ అహ్మద్ (హెచ్ఎంఎస్) నుంచి, కె.విశ్వనాథ్(ఐఎఫ్‌టీయూ), రాయమల్లు (ఐఎఫ్‌టీయూ), మిట్టపల్లి కుమారస్వామి, రాయమల్లు (టీఎస్‌యూఎస్) పల్లె క్రాంతి కుమార్(హెచ్ఎంఎస్), ఏపీఏ నుంచి శాంతి స్వరూప్, దుర్గం శ్రీనివాస్ (హెచ్ఎంఎస్),జీడీకే.1వ గని నుంచి రాంచందర్‌రావు, పిట్ కార్యదర్శి వరప్రసాద్‌రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్మికుల ఆరోగ్యం-కార్పొరేట్ల వ్యాపారం

### - సమస్యలపై సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాష్‌ను కలిసిన సీఐటీయూ బృందం..

గోదావరిఖని, జనంసాక్షి:
సింగరేణి ఏరియా ఆస్పత్రిలో ప్రారంభానికి సిద్ధమైన నూతన క్యాతలాబ్ సెంటర్‌ను సందర్శించి నిర్వహణ తీరుతెన్నులు తెలుసుకున్నామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కరోనా కాలం తరువాత చాలా మంది కార్మికులు గుండె సంబంధిత జబ్బులతో మృత్యువాత పడుతున్నారని గుర్తు చేశారు.గత రెండు సంవత్సరాల క్రితం అప్పటి సీఎండీ బలరాం నాయక్‌ను కలిసి క్యాతలాబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని అడగడంతో పునాది వేసుకున్న ఈ సెంటర్, నేడు ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారన్నారు.పూర్తిగా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించాలని డిమాండ్ చేశారు.సంక్షేమ పథకాలలో ఎల్-1 టెండర్లు ఉన్నా ఫర్వాలేదు కానీ..కార్మికుల ఆరోగ్య సంరక్షణ విషయంలో ఖర్చుకు వెనకాడకుండా ఎల్-1 టెండర్లకు తావులేకుండా చూడాలని తెలిపారు.అనంతరం ఇల్లందు గెస్ట్ హౌస్‌లో సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) జ్యోతి బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ వెంకటేశ్వర్లును ఇల్లందు గెస్ట్‌హౌస్‌లో కలుసుకొని కార్మికుల దీర్ఘకాలిక సమస్యలపై చర్చించారు.ప్రధాన డిమాండ్లు సింగరేణి కార్మికుల చిరకాల కోరిక సొంతిల్లు అమలు, మెరుగైన విద్యా,వైద్య సదుపాయాలు కల్పించడం, క్యాత్ లాబ్ సెంటర్ అనుభవంలేని రెనె హాస్పిటలకు ఇచ్చారని, తక్షణమే టెండర్ రద్దుచేసి సింగరేణి యాజమాన్యం నిర్వహించాలన్నారు. విజిలెన్స్ పెండింగ్ కేసులు, మారుపేర్ల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాలు అందించారు.ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ తప్పకుండా సొంతిల్లు అమలు కోసం, సింగరేణి అభివృద్ధి కోసం తదితర సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, అధ్యక్షులు వంగల శివరామ్‌రెడ్డి, ఆర్జీవన్ సెక్రటరీ మెండె శ్రీనివాస్, అనబోయిన శంకర్, అర్జీ-2 అధ్యక్షులు బానోతు వినయ్, తోట నరహరిరావు, తదితరులున్నారు.

## పేరపల్లిలో తీరన లో- వోల్టేజ్ సమస్య

**మంథని, ( జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలోని పేరపల్లి గ్రామంలో గత కొంతకాలంగా విద్యుత్ సరఫరా నాణ్యత తక్కువగా(లో-వోల్టేజ్) ఉండటంతో గ్రామస్థులు ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యను గ్రామ సర్పంచ్ బొంగోని సదయ్య రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. ?దీనిపై మంత్రి తక్షణమే స్పందించి, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. మంత్రి ఆదేశాలతో అధికారులు యుద్ధప్రాతిపదికన స్పందించి, గ్రామానికి కొత్త ట్రాన్స్ఫార్మర్‌ను మంజూరు చేసి శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు,బొంగోని సదయ్యకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంలో మహిళా వాత్సవాల సందర్భంగా వెయ్యి రోజుల ప్రాముఖ్యత

**జనంసాక్షి రాయికల్ :**
రాయికల్ పట్టణ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంలో మహిళ వారోత్సవాలు తేదీ 25-05-2026 నుండి 30-05-2026 వరకు మున్సిపల్ కార్యాలయం నందు తేదీ 29-05-2026 శుక్రవారం రోజున ఆచీూ (డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్) ఆడెపు భాస్కర్ అధ్యక్షతనలో సిడిపిఓ జయప్రద ఆధ్వర్యంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ చేతుల మీదుగా ఏడు నెలల పిల్లలకి అన్నప్రాసన మరియు మూడు సంవత్సరాల లోపు పిల్లలకి అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది డి డబ్ల్యూ ఓ భాస్కర్ మాట్లాడుతూ... వెయ్యి రోజులు అంతా గర్భం ధరించిన రోజు నుండి పుట్టిన పాప రెండు సంవత్సరాల వరకు 1000 రోజులు అంటారు ఇది చాలా కీలకమైన దశ చాలా జాగ్రత్త వహించవలసి ఉంటుంది గర్భవతి అని తెలుసుకునరోజు రిజిస్ట్రేషన్ చేయించుకుని రక్త పరీక్షలు నిర్వహించిన అంగన్వాడి కేంద్రం నాకు వచ్చి గర్భిణిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అదన్నపు పోషకాహారం తీసుకుంటూ ఎక్కువ మోతాదులో ఆకుకూరలు కూరగాయలు పప్పు దినుసులు చిరుధాన్యాలు మొలకెత్తిన గింజలు ఎక్కువ శాతం గా తీసుకుంటూ అయోడిన్ ఉప్పు వాడాలని మరియు పల్లీలు నువ్వులు కొబ్బరి బెల్లం పాలు కోడిగుడ్డు నిత్యం తీసుకోవాలని మూడు సంవత్సరాల లోపు పిల్లలని అంగన్వాడీ కేంద్రంలోకి పంపాలని ఈ దశలో పిల్లలు మెదడు చాలా ఇల్లుకు పునాది లా బాల్య ఆరంభ దశలో అంగన్వాడి పిల్లల భవిష్యత్ పునాదు లాగా ఉంటుందని కార్పొరేట్ స్కూల్లో మెదడు పై భారం పడి పిల్లల పిల్లల ఎదుగుదలకి ఆటంక పడుతుందని అంగన్వాడి విద్య ప్రీ స్కూల్ విద్యాలాగా ఆటపాటలతో వాళ్లు అందుకోవాల్సిన మైలురాళ్లు అంగన్వాడీలోనే చేరుతారని తెలియపరచిన్నారు మరియు డిస్ట్రిక్ట్ కోఆర్డినేషన్ మధుసారు గారు మాట్లాడుతూ పిల్లలకు జింకు ఫుడ్ పెట్టవద్దు వారికి ఇంట్లోనే ఆహార పదార్థాలలు తయారుచేసి పెట్టాలని జింక్ ఫుడ్ వల్ల చాలా రకాలైన అనారోగ్యాలు ఏర్పడతాయని మరియు ప్లాస్టిక్ వాడ వద్దని తెలిపినారు మరియు డి ఎం సి (డిస్టిక్ మిషన్ కోఆర్డినేషన్) కొండయ్య మాట్లాడుతూ.. పనిచేయు స్థలాల యందు ఆడవారిపై లైంగిక



వేధింపులు ఉన్నచో చట్టాలు దృష్టికి తీసుకొచ్చినచో వారికి తగ చర్యలు తీసుకుని జరిమానా మరియు జైలు శిక్ష ఉంటుందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఎం ఈ ఓ రాఘవులు సార్ చైర్మన్ కటకం రవీందర్ వైస్ చైర్మన్ తురుగా సౌజన్య శ్రీధర్ రెడ్డి గారు వార్డ్ కౌన్సిలర్లు హెల్త్ సూపర్వైజర్ ఏ ఎన్ ఎం ఆశ వర్కర్లు అంగన్వాడి సూపర్వైజర్లు అల్లిపూర్ రాధా ఇటిక్యాల అనూహ్య రాయికల్ పద్మావతి అంగన్వాడి టీచర్లు ఆయాలు గర్భవతులు బాలింతలు ఏడు నుంచి మూడు సంవత్సరాల పిల్లల తల్లులు ప్రీస్కూల్ పిల్లల తల్లులు కిశోర బాలికలు పాల్గొనడం జరిగింది.

# వరి కొయ్యలను కాల్చొద్దు

## మండల వ్యవసాయ అధికారి అనూష



**ముత్తారం మే 29(జనంసాక్షి)**
వర్షాకాలం సంభావిస్తున్న తరుణంలో పంట పొలాల్లో ఉన్న
వరి కొయ్యలను కాల్చడంతో భూసారం దెబ్బ తింటుందని ముత్తారం మండల వ్యవసాయ అధికారి అనూష శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చితే రైతులకు నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదు అని తెలిపారు.వరి కొయ్యలను కాల్చితే విపరీతమైన వేడితో నత్రజని,ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుందన్నారు.పంటలకు అవసరమైన ఖనిజ,లవణాలు దెబ్బతింటాయి.పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు,తొండల్లాంటి అనేక రకాల జీవరాశు లు చనిపోయే ప్రమాదం ఉందన్నారు.ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందని వివరించారు. పొలాన్ని కలియ దున్నితే ఎన్నో లాభాలు ఉన్నా యని చెప్పారు. వరి కొయ్యలను నేలలో కలియ దున్నడం వల్ల సేంద్రియ కర్బనశాతం పెరిగి అధిక దిగుబడులు వచ్చే అవకాశ లు ఉన్నాయి అని అన్నారు. దుక్కి దున్నే సమ యంలో సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్ లేదా వేస్ట్ డీకం పోజర్ చల్లితే వరి కొయ్యల అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. సూపర్ ఫాస్ఫేట్ చల్లితే భూమి చౌడుబారడం నుంచి తప్పించడమే కాకుండా భూమిలో సేంద్రియ పదార్థాల స్థాయిని పెంచుతుందని అన్నారు. కలియ దున్నడం వల్ల ఎకరాకు టన్ను వరకు ఎరువు తయారవుతుందని సూచించారు.

## ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద గొర్రెల పంపిణి



**సదాశివనగర్ (జనంసాక్షి)**
సదాశివనగర్ మండలం ఉత్తనూర్ గ్రామంలో మహిళా సంఘాలకు శుక్రవారం ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద గొర్రెల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ రాజయ్య మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా గొర్రెలు మేకల పెంపకం యూనిట్లను మహిళలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ పథకంలో వెన్నెల మహిళా సంఘం సభ్యురాలు బొంపల్లి లక్ష్మి గొర్రెలు మేకల పెంపకం కొరకు ఒక్కో యూనిట్ రూపాయలు రెండు లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఏపీఎం ప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందానికి గొర్రెలు, మేకలు, నాటు కోళ్ల పెంపకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బలంభాయ్, గ్రామ సంఘ అధ్యక్షురాలు సుజాత, సిసి భూమయ్య, వివో ఏలు ప్రవీణ్, మహేశ్వరి, మహిళా సంఘాలు పాల్గొన్నారు.



## 4వరోజు వివోఏల నిరవధిక సమ్మెకు తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన నాయకులు.. సంఘీభావం

**గంభీరావుపేట మే 29 (జనంసాక్షి):**
గంభీరావుపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న నాలుగవ రోజు వివోఏల నిరసన దీక్షకు తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ నాయకులు కూర సురేష్ పటేల్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజురాజన్న సిరిసిల్ల జిల్లా మండల ఇన్చార్జిలు కూర సురేష్, వరద సతీష్, సుధాకర్ శర్మ, సుమలత శర్మ సంఘీభావం తెలిపారు. వివోఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేం దుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మండల వివోఏ ల సంఘం నాయకులు సంతోష మాట్లాడుతూ, రూ. 20వేల వేతనం చెల్లించాలని, అర్హులైన వివో ఏ లను సీసీలుగా పదోన్నతి కల్పించాలని, ఆరోగ్య భీమా తో పాటు తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివో ఏ లకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షరాలు వాసం మమత ఉపాధ్యక్షురాలు మమత,కార్యదర్శి కీర్తి, కోశాధికారి భారతి, సహాయ కార్యదర్శి, ఇస్లావత్ పద్మ, మంజుల రజిత మయూరి లక్ష్మి, శిరీష, సంతోష, మేర పద్మ , పద్మా రెడ్డి,మల్లీశ్వరి, నవీన పాల్గొన్నారు.

## పంట వ్యర్థాలకు నిప్పు పెట్టొద్దు

## ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు: ఎస్సై అశోక్

**ఇల్లంతకుంట మే (జనంసాక్షి )**
ఇల్లంతకుంట మండల పరిధిలో రైతులు పంట అవశేషాలు, వరి కొయ్యలు, గడ్డి వ్యర్థాలకు నిప్పు పెట్టవద్దని ఎస్సై సిరిసిల్ల అశోక్ సూచించారు. ఇలా చెయ్యడం వలన భూమిలోని సారవంతమై నెలలు దెబ్బ తింటాయని అలాగే పంటకు అవసరమైన బ్యాక్టీరియా చనిపోతుంది. ఇలా చేసిన వారిపై జివోనంబర్ 27 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతాయాని, పంట వ్యర్థాలను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు పక్కనున్న పంటలు, విద్యుత్ స్తంభాలు, చెట్లు మరియు ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ పంట వ్యర్థాలకు నిప్పు పెట్టిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అశోక్ స్పష్టం చేశారు. రైతులు బాధ్యతగా వ్యవహరించి పంట అవశేషాలను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని కోరారు.




# కూలీల సంఖ్యను మరింత పెంచాలి

## సాలూర ఎంపీడీవో శ్రీనివాస్

బోధన్, మే 29 ( జనంసాక్షి ) :
కూలీల సంఖ్యను మరింత పెంచి ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని సాలూర ఎంపీడీవో శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం సాలూర మండల కేంద్రంలోని పినికుంట చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ఎండాకాలంలో దృష్టిలో పెట్టుకొని కూలీలకు మంచినీటి వసతి తప్పక కల్పించాలన్నారు. అలాగే నీడ సౌకర్యం సైతం కల్పించి వారికి వడదెబ్బ తగలకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉపాధి పథకం కూలీల హాజరు శాతాన్ని మరింత పెంచాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ సయ్యద్, ఉపాధి హామీ పథకం కూలీలు ఉన్నారు.



## ఎమ్మెల్సీ కవిత తాపీ మేస్త్రీలపై కించపరిచేల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



**తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం**
**కామారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మర్లు సాయిబాబు**

**కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మే 29 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సెంట్రింగ్ మేస్త్రిల సమావేశంలో తాపీ మేస్త్రి హటావో సెంట్రింగ్ మేస్త్రి బచావో అనే వ్యాఖ్యలు అనడం బాధాకరమైన విషయం అన్నారు వెంటనే ఆ వ్యాఖ్యలను వెనకకు తీసుకోవని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న తాపీ మేస్త్రులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా ఇన్చార్జి మర్లు సాయిబాబా మాట్లాడుతూ మాట్లాడుతు తాపీ మేస్త్రీలు, సెంట్రింగ్ మేస్త్రీలు భవన నిర్మాణ రంగానికి రెండు కళ్ళ లాంటివారని గుర్తు చేశారు ఒక నాణెం కి రెండు వైపులా పదును ఉన్నట్టే రెండు వృత్తులు కార్మికులు సమాజ నిర్మాణాల్లో సమాన బాధ్యత వాయిస్తారని తెలిపారు. ఒక భవనంనిర్మాణం పూర్తి కావాలంటే తాపీ మేస్త్రి సెంట్రింగ్ మేస్త్రి ఇద్దరి కృషి అవసరమని అటువంటి వారిని విడదీసి మాట్లాడడం సిగ్గు సేటాని అన్నారు. . కొంతమంది బాధ్యత లేకుండా తమ కూడా గట్టిగానే స్పందించాల్సి వస్తుందని స్పష్టం చేశారు కార్మిక సంఘాల నుంచి ఎదిగి స్థానిక స్థాయి నుండి రాష్ట్ర స్థాయి రాజకీయాల్లో రాణిస్తున్న నాయకులు కూడా ఉన్నారని గుర్తు చేశారు ఇకపై ఎవ రైనా తాపీ మేస్త్రీలను అవమమిం చేలా వ్యాఖ్యలు చేస్తే సహించే ప్రసక్తే లేదనీ కష్టాల్లో కూడా కలిసిమెలిసి పనిచేసే 14 రంగాల. కార్మికు లను విడదీసే ప్రయత్నాలను కార్మిక లోకం తిప్పి కొడుతుందని. భవన నిర్మాణంలో 14.రంగలలోనే మొదటి స్థానం మేస్త్రిలు అని హెచ్చరించారు.